తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
22 సెప్టెంబర్ 2025



# అనుమతి 150..
# అక్రమం 800..!?



## ఆరంతస్తుల భవనం..
## 36 పోర్షన్ల భారీ నిర్మాణం

- నిబంధనల విషయంలో అధికారుల ఆదేశాలు బేఖాతర్
- ఓ ప్రముఖ దినపత్రిక అండతో రెచ్చిపోతున్న బిల్డర్..?
- ఆక్రమణను, అక్రమాన్ని తక్షణమే కూల్చివేయాలని స్థానికుల డిమాండ్

*శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :*

ఒకప్పుడు ఏదైనా తప్పు చేయాలంటే భయపడేవారు. కానీ నేడు తప్పులు ఎంచుకొని మరి వాటిని పూర్తి చేయడానికి పరిస్థితులను, వ్యవస్థలోని లొసుగులను వాడుకోవడం పరికిపాటిగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఇదే కోవలోకి శేరిలింగంపల్లి నియోజక వర్గం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధి గంగారం ప్రాంతంలో ఓ భవన నిర్మాణ ఘటన వస్తుంది.



➤ మెయిన్‌లో..

## తల్లిదండ్రులను హత్య చేసిన కన్న కొడుకు

**మల్కాజిగిరి, సెప్టెంబర్21(జనంసాక్షి)** కనిపించిన తల్లిదండ్రులను హత్య చేసి కుమారుడు పరారైన సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సి ఐ సందీప్ కుమార్ తెలుగులో వివరాలు ప్రకారము సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజయ్య (60) లక్ష్మి (55) భార్య భర్తలు. వీరి కుమారుడు శ్రీనివాస్ (35) మానసిక స్థితి బాగాలేక కొన్ని రోజులుగా ఎర్రగడ్డ హాస్పటల్లో చికిత్స అనంతరం తల్లిదండ్రులు ఇంటికి తీసుకొని వచ్చారు. మద్యం మత్తులో ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న కర్రతో తల్లిదండ్రులను హతమార్చి నింది తుడు పరారై నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాల సేకరిస్తున్నామని అన్నారు.

## గాయపడిన కార్మికురాలికి న్యాయం



నిజాంపేట్: కార్మికులకు ఎటువంటి అన్యాయం జరిగినా వారికి అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాటం చేసే ఏకైక సంస్థ సిఐటియు ఎర్రజెండా పార్టీ మాత్రమేనని దుండిగల్ గండిమైసమ్మ మండల బోడిగె బుడిగె కన్వీనర్ బొడిగె లింగస్వామి తెలిపారు. కాంట్రాక్టర్‌తో రెండు సార్లు చర్చలు జరిపి, కార్మికురాలికి లక్ష రూపాయల నష్టపరిహారం అందించేలా చేయడం జరిగింది. కాంట్రాక్టర్‌ను సహకరించేలా చేసింది. సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి, కార్మికురాలికి లక్ష రూపాయల నష్టపరిహారం అందించేలా చేయడం జరిగింది.

## సిద్ధిస్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** సిద్ధిస్ స్కూల్లో ప్రాంగణం శనివారం పూల వన్నెలతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను ఘనంగా జరుపుకు న్నారు. విద్యార్థులు బతుకమ్మపై పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ ప్రాము ఖ్యతను వివరించారు. ప్రకృతిని పూజించే ఈ పండుగ తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరువాత విద్యార్థులు, ఉపాధ్యాయులు అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపా డారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సత్య శర్మ మాట్లాడుతూ "మన సంప్రదాయాలు, సంస్కృతులు పిల్లలకు పరిచయం చేయడం చాలా ముఖ్యమైనది. బతుకమ్మ వంటి పండుగలు మన సమాజంలో ఐక్యత, ఆనందం, సహకారం కలిగిస్తాయి. పిల్లలు ఈ విలువలను తెలుసుకోవడం



గర్వకారణం" అని అన్నారు. అంతేకాదు, సిద్ధిస్ స్కూల్ చక్రదారి నగర్, ఆల్విన్ కాలనీలో కొత్త బ్రాంచ్ ప్రారంభించ బోతున్నది. ఇక్కడ సీబీఎస్ఈ, రోబోటిక్స్ సిలబస్ అందుబాటులో ఉంటుందని, మొదటి 100 ప్రవేశాలపై ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తు న్నారని ప్రకటించారు. కార్యక్రమం చివర ప్రసాదం పంచి వేడుక ముగిసింది.

8



## రాజేంద్రనగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**రాజేంద్రనగర్, సెప్టెంబర్21(జనం సాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మహిళలు ఎంగిలిపువ్వు ,అమావాస్య బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మైలార్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, అత్తాపూర్, బండ్లగూడ జాగీర్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ మహిళ కౌన్సిలర్లు, కాలనీవాసులతో కలిసి రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో , ఒక్కేసి పువ్వేసి చందమామ, ఒక్క జాములాయే చందమామ అంటూ మహిళలు ఆడి పాడారు.అల్కాపురి టౌన్షిప్ గణేష్ మండలి అతర్వ అధ్యక్షుడు, ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బతుకమ్మ ఆడారు. మణికొండ మున్సిపాలిటీలోని మర్రి చెట్టు కూడలి వద్ద మాజీ కౌన్సిలర్ శ్వేతా బాల్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో మహిళలు, చిన్నారులు బతుకమ్మ పాటతో ఆడి పాడారు. వెంకటేశ్వర కాలనీ నెక్నాంపూర్‌లో మహిళలు బతుకమ్మ పండుగలో ఆడి పాడారు. నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి లోమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఆడి పాడారు.









## సంచార జాతులకు దుస్తుల పంపిణీ

- ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు సాయం
- స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- బిస్కెట్ ప్యాకెట్లతో పాటు దుస్తులు అందజేత
- డాక్టర్ సంజీవ్ కుమార్ నేతృత్వంలో కార్యక్రమం

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** నగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లను నివాసాలుగా చేసుకుని జీవనం సాగిస్తున్న అనాథలు, నిరుపేదలు, సంచార జాతుల వారికి స్కై ఫౌండేషన్ దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేసింది. ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సేవా సభ్యులు పాల్గొన్నారు. నిరాశ్రయులకు ఆసరాగా నిలిచేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి దుస్తులతో పాటు ఆహార పదార్థాలను అందజేసి, వారి జీవన స్థితిలో కొంత ఉపశమనం కల్పించే ప్రయత్నం చేశారు. స్కై ఫౌండేషన్ సభ్యులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిరుపేదలను గుర్తించి, వారి అవసరాలకు తగిన సాయం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాలకు సహాయం చేయాలనే లక్ష్యంతో స్కై ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

## అమావాస్య సందర్భంగా బొడ్రాయి (నాబిశిల) కు ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ లో గల నాబిశిల(బొడ్రాయి) కి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య బతుకమ్మ సందర్భంగా డివిజన్ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి అమావాస్య రోజున తాను బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ కొలుకుల జైహింద్, శంకర్, వినోద్, జైపాలరెడ్డి, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు నక్క వెంకటమ్మ మృతి చెందింది. వెంకటమ్మ మృతి పట్ల గ్రామ బిజెపి నాయకులు పాలాది శ్రీనివాస్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో విటల్ గౌడ్, చల్ల కొండ నరసింహ , నక్క నరసింహ, తట్టేపల్లి నరసింహ , పుట్నాల శ్రీను, పులి శ్రీకాంత్ , నక్క మల్లేష్, నక్క ఆనంద్ , నక్క పెద్ద మల్లేష్ , నక్క ఆంజనేయులు ఉన్నారు.

## 50 శాతం పెరిగిన ఆర్టీసీ బస్సుల ఛార్జీలు




**ఉప్పల్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** దసరా సెలవుల నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ బస్సు ఛార్జీలను 50 శాతం పెంచింది. పండుగ పూట అదనపు బస్సుల పేరుతో ఈ ఛార్జీల పెంపు జరిగింది. ఉప్పల్ నుండి తొర్రూరు సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ఛార్జీ గతంలో రూ.300 ఉండగా, ఇప్పుడు రూ.430కి పెరిగింది. అలాగే, మహబూబ్ నగర్ నుండి ఎంజీబీఎస్ సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ఛార్జీ రూ.220 నుండి రూ.290కి పెంచారు. ఈ ఛార్జీల పెంపుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.




**హయత్ నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** హయాత్ నగర్ లోని రాఘవేంద్ర కాలనీ లో గౌతమీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మెయిన్ బ్రాంచ్ లో బతుకమ్మ, దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విచిత్ర వేషధారణలతో, ఆనంద ఉత్సాహాలతో సందడి చేశారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ దొడ్ల వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
- అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు సెప్టెంబర్ 21(జనంసాక్షి):** అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ లో కోలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అల్లంపల్లి ప్రకాష్ దంపతుల ఆధ్వర్యం లో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి అత్యంత మహిమగల దేవత అని అన్నారు. భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు.కట్ట మైసమ్మ ఆలయంలో 34 నెలల పాటు ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అల్లంపల్లి ప్రకాష్ కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని అలాగే అమ్మవారి ఆలయంలో వైభవంగా నవరాత్రి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రులతో పాటు మహిళలందరూ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సింధూ కళాశాల నుండి శ్రీ చైతన్య హై స్కూల్ వరకు అతి త్వరలోనే రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులపై శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, నరేష్,సుధాకర్, కూజాల నర్సిములు అంజిలయ్య, పాపయ్య, రమేష్ వెంకటేష్ కిషోర్ నందు నాయక్, జై ప్రకాష్, అల్లంపల్లి శ్రీనివాస్, రాజు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- విద్యా,ఉద్యోగ,రాజకీయాల్లో మహిళలకు హక్కులు కల్పించాలి
- అప్పుడే డాక్టర్ అంబేద్కర్ కలలు సహకారమవుతాయి
- బోడుప్పల్లో 344వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య




**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 344వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతిని ప్రేమించడం తెలంగాణ ప్రజల సంస్కృతిలో ఒక భాగమని, అందుకు నిదర్శనం పూలను పూజించే బతుకమ్మ పండుగ అని అన్నారు .అత్యంత పవిత్రంగా,ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ మహిళలు బతుకమ్మ పండుగ ఉంటారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సైతం బతుకమ్మ ఒక ఉద్యమ స్ఫూర్తిని నింపిందని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అనుక్షణం పోరాడి తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని, అంబేద్కర్ కృషి ఫలితంగానే నేడు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో మహిళలకు రిజర్వేషన్లు సాధ్యం అయ్యాయని, మహిళా సాధికారత కోసం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కలలు సహకారం కావాలంటే మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతమై విజయం సాధించాలి అని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, జడ శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

## కార్మికులంత ఈశ్రమ్ కార్డు ప్రయోజనాలు పొందాలి

- సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** అసం ఘటిత రంగ కార్మికు లందరూ కేంద్ర కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఈశ్రమ్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను తప్పక పొందాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయ కులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా BOC ప్రధాన కార్యద ర్శి దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో, అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారాయణ రెడ్డి ఫేజ్- 3 భూ పోరాట కేంద్రంలో నిర్వహించిన నూతన ఈశ్రమ్ కార్డు నమోదు కార్యక్ర మానికి యాదిరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే, వారి నామినీకి రెండు లక్షల రూపాయల భీ మా లభిస్తుందని,ప్రమాదంలో గాయపడితే లక్ష రూపాయల వరకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందుతుందని, అసంఘటిత రంగ కార్మికులు ఈ కార్డు పొందడం ద్వారా సామాజిక భద్రతను పొందవచ్చుని, అందరూ అవగాహన పెంచుకొని తప్పక నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విరమించాలని, కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, పార్టీ నాయకులు కాటి అరుణ, పాల్గొన్నారు.

## ప్రభాకర్ ఇంట్లో విరబూసిన బ్రహ్మకమలం

**వికారాబాద్ సెప్టెంబర్ 21, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రం శివరాంనగర్ కాలనిలో అరుదైన బ్రహ్మకమలం విరబూసింది. పోస్టల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయ్ నళ్ళపూరం ప్రభాకర్ ముదిరాజ్ ఇంటి ఆవరణలో శనివారం రాత్రి బ్రహ్మకమలం విరబూసింది. హిమాలయాల్లో మాత్రమే వికసించే ఈ బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో విరబూయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బ్రహ్మకమలం పుష్పానికి హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటే తప్ప ఇంటి ఆవరణలో అరుదైన బ్రహ్మ కమలం విరబూయదని ప్రభాకర్ పరవశించి పోయారు. అరుదైన బ్రహ్మకమలం విరబూయడానికి 25 రోజుల సమయం పడుతుంది. బ్రహ్మ కమలం రాత్రి మాత్రమే విరబూస్తుంది. కమలం విరబూసిన సమయంలో వెదజల్లే సువాసన కొన్ని మీటర్ల వరకు వ్యాపించటం దాని ప్రత్యేకతగా చెప్పుకుంటారు. విరబూసిన బ్రహ్మ కమలం కొన్ని గంటలు మాత్రమే విచ్చుకొని తర్వాత వాడిపోతుంది. కుటుంబ సభ్యులతో బ్రహ్మ కమలాన్ని తిలకించారు, గతంలో ఎనిమిది బ్రహ్మ కమలాలు విరబూసినట్టు వాటిని సంతోషిమాత ఆలయం, హనుమాన్ ఆలయాల్లో భగవంతుని పూజలో పెట్టినట్టు ప్రభాకర్ తెలిపారు.



# దోమ మండలంలో చైతన్య శాంతి పాదయాత్ర



**దోమ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని కొండాయ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 28వ తేదీన జరిగే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిస్టాపన నిమిత్తమై సీనియర్ న్యాయవాది, అంబేద్కర్ ఆశయ సాధకులు కదుమూరు ఆనందం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యమ వేదికల నాయకులు, కార్యకర్తలు ఆదివారం కొండాయపల్లి నుండీ దోమ మండల కేంద్రం మీదుగా పరిగి వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర మండల కేంద్రానికి చేరుకోగానే వారికి దోమ బిఆర్ఎస్, కాంగ్రెస్, అంబేద్కర్ సంఘ నాయకులు స్వాగతం పలికారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్బంగా సీనియర్ న్యాయవాది, అంబేద్కర్ వాది కదుమూరు ఆనందం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ప్రతి ఊరు, వాడలలో ప్రతిష్టించడం సంతోషమని, అదేవిదంగా కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ దోమ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విజయానికి తొలిమెట్టు పాదయాత్ర అని, అభివృద్ధికి, నవ సమాజ స్థాపనకు సూచిక అని,పాదయాత్రలో వేసిన ముందు అడుగును చూసి వెనక నడుస్తున్న కాలు ఆపనింద పాలు కాకుండా ధైర్యంతో వేసే ముందడుగే పాదయాత్రలో స్పూర్తిని ఇస్తుందని బాబా సాహెబ్ ఆశయమని కొనియాడారు.దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బోయిని లక్ష్మయ్య ముదిరాజ్, మాజీ వైస్ ఎంపిపి మల్లేశం మాట్లాడుతూ 28 న జరగబోయే బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అన్ని కుల సంఘాలు ఏకమై పాదయాత్రకు నాంది పలకడం శుభ ప్రదాయకమని, ఈ నెల కొండాయపల్లి గ్రామంలో ప్రతిష్టించే అంబేద్కర్ విగ్రహనికి ప్రతి ఒక్కరు తమ వంతుగా హాజరై అంబేద్కర్ స్పూర్తిని సమ సమాజానికి తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, తాలూకా, మండల అంబేద్కర్ నాయకులు, అంబేద్కర్ వాదులు,యువజన సంఘాలు,సీపీఐ, సిపిఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, మండల ప్రజలు, పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు

- విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి
- ఉస్మానియా విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ ఏ.క్రిష్ణయ్య
- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం యూనిట్ - 4 సేవలు అభినందనీయం
- తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి
- తట్టి అన్నారంలో ముగిసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ -4 ప్రత్యేక శిబిరం




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** విధ్యార్థులు దేశ భవిష్యత్ నిర్మాతలని ఉస్మానియా విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ డీన్, సీనియర్ ప్రొఫెసర్ ఏ.క్రిష్ణయ్య అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టి అన్నారం గ్రామంలో బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ - 4 వాలంటర్లు 7 రోజుల ప్రత్యేక శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ డీన్, సీనియర్ ప్రొఫెసర్ ఏ.క్రిష్ణయ్య హాజరై మాట్లాడారు... విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు దేశానికి సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో విద్యతో దేనినైనా సాధించవచ్చునని, ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. అనంతరం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, మహిళా విద్యా, జలసంరక్షణ అంటూ రోగాలు నివారించే కార్యక్రమాలను నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మావతి, డాక్టర్.వెంకటేశ్వర్లు, తదితరులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూత్ మోటివేటర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు హాజరైన విద్యార్థులకు జాతీయ స్థాయిలో సాహసయాత్ర, జాతీయ సమైక్యత శిబిరాలకు జాతీయ స్థాయిలో యువజనోత్సవాలకు ప్రోత్సహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కుమార్ సారధ్యంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ నేతృత్వంలో 3600 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో శిక్షణా పొంది జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యూనిట్ రోహిణి, మీన, అర్చన, గాయత్రి వారి అనుభవాలను తెలియజేస్తూ గ్రామ ప్రజలకు, నాయకుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామంలో డ్రగ్స్ వాడకం హానికరమని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం తమ అదృష్టంగా భావించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -4 వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కులం : మనసుకు సంకెళ్లు, వర్ణ వ్యవస్థను బద్దలు కొట్టాలి

**ఘట్కేసర్, సెప్టెంబర్, 21 (జనంసాక్షి):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 232వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా లకవత్ భీమ్లా నాయక్ (ప్రెసిడెంట్, సప్తగిరి కాలనీ నారపల్లి) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. లకవత్ భీమ్లా నాయక్ మాట్లాడుతూ.. భారత దేశం లో ఉన్న ప్రతి ఒకరు బాబాసాహెబ్ కి రుణపడి ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన భారతదేశాన్ని నిలపెట్టిన ఘనుడు బాబాసాహెబ్ అని చెప్పారు. భారత దేశం లో 18 డిగ్రీలు చదివిన వ్యక్తి, ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలని చదివి భారతదేశంలోని అని వర్గాలకి, కులాలు అత్యున్నతమైన స్థానాన్ని ఇచ్చి ప్రతి ఒక పౌరున్ని సమానమైన హక్కులని పొందుపర్చిన వ్యక్తి డా. బాబాసాహెబ్ అంబెడ్కర్. భారత రాజ్యంగా పీఠిక లో ఉన్నా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్యం ప్రతి పౌరుని హక్కు అని తెలియజేసారు. భారత రాజ్యాంగంలో అగ్రవర్ణాల్లోని పేదలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హక్కులు కోసం పొందుపర్చిన ఆర్టికల్స్ ని ప్రస్తావించి వాటి ఉపయోగాలు తెలియజేసారు.



భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి న్యాయం చేసిన మహెూన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబెడ్కర్. మహిళలకు రిజర్వేషన్ తో మహిళలు అభ్యునతకి పోరాడిన వ్యక్తి అంబెడ్కర్ అని చెప్పారు,.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), కే.నర్సింగ్ రావు, బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇ డబ్లు ఎస్ కాలనీ), ఇ విష్ణు, జి ప్రవీణ్, ప్రసాద్, తృప్తి, అభింద్య తదితరులు పాల్గొన్నారు.

### శివాలయంలో ఘనంగా

## మాస శివరాత్రి పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి):** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేట కు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఇండస్ వ్యాలీ స్కూల్లో ప్రారంభమైన

### బతుకమ్మ సంబరాలు




**కొడంగల్, సెప్టెంబర్ 21(జనంసాక్షి):** ఇండస్ వ్యాలీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పూలతో దేవుడిని పూజించడం సర్వసాధారణం కానీ, ఆ పూలనే పరమ పవిత్రంగా పూజించడం ఒక్క తెలంగాణలోనే ప్రత్యేకం అని అన్నారు. ప్రకృతిని అమ్మగా భావించి, పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు సాంస్కృతిక విన్యాసాలు, కోలాటం, బొడ్డెమ్మ ఆటలతో తెలంగాణ అక్కచెల్లెలు ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు బతుకమ్మను సంతోషంగా సాంస్కృతిక నృత్యాలు చేసి, చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి

### ఆర్థిక సహాయం

**మల్కాజిగిరి, సెప్టెంబర్21 (జనంసాక్షి):** అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిడుగు వెంకటేష్ అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు ఆయన నివాసానికి వెళ్లి 15000 నిత్యావసర సరుకులకు 5000విలువైన మందులను అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో తాను ముందుకు వెళు న్నానని,ఈ సహాయ కార్యక్రమంలో పీఎన్ఆర్ సభ్యుల పాత్ర మరచిపోలేనిది అని నాగరాజు తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తే, రాబోయే రోజుల్లో మందికి సహాయం చేస్తానని ఆయన ఆశాభా వం వ్యక్తం చేశారు. సహాయం అందుకున్న వెంకటేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

